క్లుప్తంగా

సోదరభావంతో మెలగాలి



తెయూ(డిచ్‌పల్లి): హాస్టల్ విద్యార్థులు సీనియర్, జూనియర్ అనే తేడా లేకుండా కలిసిమెలిసి సోదర భావంతో మెలగాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ సూచించారు. బోధన్‌లో బీసీ హాస్టల్ ఘటన నేపథ్యంలో శనివారం డిచ్‌పల్లి హాస్టల్ విద్యార్థులతో శనివారం ఆయన సమావేశం నిర్వహించారు. రాజేశ్వర్ మాట్లాడుతూ.. విద్యార్థులు గొడవలకు దూరంగా ఉంటూ చక్కగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఏవైనా సమస్యలు వస్తే సంబంధిత హాస్టల్ వార్డెన్‌కు చెప్పాలని తెలిపారు. ఇంటర్ విద్యార్థులు పరీక్షల్లో రాణించాలని, కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రెన్స్ టెస్ట్ మెటీరియల్‌ను పీడీఎస్‌యూ తరఫున ఉచితంగా అందజేస్తామని తెలిపారు. నాయకులు రవీందర్, అక్షయ్, వరుణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ దిష్టిబొమ్మ దహనం



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ దిష్టిబొమ్మను శనివారం ఏబీవీపీ నాయకులు దహనం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కేరళ రాష్ట్రంలోని వెటర్నరీ అండ్ యానిమల్ హజ్బెండరీ యూనివర్సిటీలో రెండో సంవత్సరం చదువుతున్న జేఎస్ సిద్ధార్థ్ మృతికి కారణమైన ఎస్ఎఫ్ఐ గుండాలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సాయికుమార్, నాగరాజు, అనిల్, తరుణ్, ప్రమోద్, మహేష్, సాయికృష్ణ, రాము, మోహన్, శ్రీకాంత్, మణికంఠ, సాయి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

13న పెన్షనర్ల కుటుంబ సమ్మేళనం



నిజామాబాద్‌నాగారం: నగరంలో ఈనెల 13న తెలంగాణ ఆల్ పెన్షనర్స్- రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పెన్షనర్ల కుటుంబ సమ్మేళనం నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి మదన్ మోహన్ తెలిపారు. నగరంలోని కార్యాలయంలో శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. 13న వినాయక్ నగర్‌లోని బస్వా గార్డెన్‌లో ఉదయం 10:30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ముఖ్యఅతిథిగా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, అడిషనల్ కలెక్టర్ కిరణ్‌కుమార్, జిల్లా ప్రజాపరిషత్ సీఈవో ఉష హాజరవుతున్నారన్నారు. సంఘ ప్రతినిధులు శాస్త్రుల దత్తాత్రేయ రావు, భోజారావు, నారాయణ, సుదర్శన్ రాజు, హనుమాండ్లు, ప్రసాద్‌రావు, దీనసుజనా, పూర్ణచంద్రరావు, జ్ఞానేశ్వర్, శంకర్, అశోక్ ఉన్నారు.

మహిళలు సంఘటితం కావాలి



డిచ్‌పల్లి: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా ప్రతిరేక విధానాలను నిరసిస్తూ మహిళలు సంఘటితం కావాలని పీవోడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్య పేర్కొన్నారు. ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో శనివారం మండలంలోని ధర్మారం(బి) గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా సంధ్య మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. వెంకన్న, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



నిజామాబాద్‌సిటీ: నగరంలో శనివారం పద్మశాలి వధూవరుల పరిచయ వేదిక కార్యక్రమ కరపత్రాలను సంఘ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఈనెల 31న రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో 'పద్మశాలి వధూవరుల పరిచయ వేదిక' నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రముఖ సంఘ సంస్కర్త, పద్మశాలి కురువృద్ధులు, మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి నర్సింలు పర్యవేక్షణలో కార్యక్రమం కొనసాగుతుందన్నారు. కార్యక్రమాన్ని పద్మశాలి కులబాంధవులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాయకులు భీమర్తి రవి, ముదిగొండ మనోహర్, మద్ద అబ్బయ్య, బూస శ్రీనివాస్, అడ్డగట్ల దుర్గా ప్రసాద్, లోల రాజేందర్, కస్తూరి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

నిధులొచ్చేదెప్పుడు..?

నిలిచిన 'పట్టణ ప్రగతి'
- మున్సిపల్‌కు 9నెలలుగా రూ. 11.25కోట్లు పెండింగ్
- ముందుకుసాగని అభివృద్ధి పనులు



కార్పొరేషన్ రిపోర్ట్

నిజామాబాద్‌నాగారం: పట్టణాలు, పల్లెల అభివృద్ధి కోసం గత ప్రభుత్వం పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి పథకాల పేరిట ప్రతినెలా నిధులను విడుదల చేసేది. పట్టణ ప్రగతి కింద నగరానికి సైతం నిధులు వచ్చేవి. కానీ గత కొన్ని నెలలుగా నిధులు రాకపోవడంతో నగర మున్సిపల్ కార్పొరేషన్‌లో అభివృద్ధి పనులు కొనసాగడం లేదు. దీంతో నిధుల కోసం అధికారులు ఎదురు చూడాల్సి వస్తోంది.

ప్రభుత్వం మారినా నిధులు రావాల్సిందే..

గత ప్రభుత్వం పట్టణ ప్రగతి పేరిట నిధులను విడుదల చేసేది. ప్రస్తుతం బీఆర్ఎస్ ఎన్నికల్లో ఓడి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అయినా సరే నిధులు మాత్రం విడుదల చేయాల్సి ఉంది. ప్రభుత్వాలు మారిన, పట్టణ ప్రగతి పేరు మార్చినా నిధులు మాత్రం తప్పకుండా విడుదల అవుతాయని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. నగర అభివృద్ధి కోసం తప్పకుండా నిధులు వస్తాయంటున్నారు. నిధులు విడుదల చేస్తే నగరంలో రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణం, పెండింగ్ బిల్లుల చెల్లింపు వంటివి చేయవచ్చని అధికారులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం స్పందించి నగరానికి నిధులు విడుదల చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఇదీ పరిస్థితి..

నిజామాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 60 డివిజన్లు ఉన్నాయి. ఒక్కో డివిజన్‌లో సుమారు 4 నుంచి 6వరకు కాలనీలు ఉన్నాయి. ఇందులో విలీన గ్రామాలు 9 ఉన్నాయి. అయితే డివిజన్‌లలో ఉన్న రోడ్లు, డ్రెయినేజీ, శానిటేషన్, హరితహారం, విద్యుత్ బిల్లులు తదితర సమస్యల పరిష్కారానికి నిధులు అవసరం. ఈక్రమంలో గత ప్రభుత్వం పట్టణ ప్రగతి కింద ప్రతి నెల రూ. 1కోటీ 25లక్షల చొప్పున మూడు నెలలు, ఆరు నెలలకు ఒకసారి నిధులు విడుదల చేసేది. కానీ గత ఏడాది జూన్ నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి వరకు సుమారు రూ. 11కోట్ల 25లక్షల నిధులు పెండింగ్‌లోనే ఉన్నాయి. డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఇట్టి నిధులు విడుదల చేయాల్సి ఉన్నా, ఎన్నికల నేపథ్యంలో నిధులు పెండింగ్‌లో పెట్టారు. ఇదిగో, అదిగో అంటు 9నెలలుగా నిధులు పెండింగ్‌లోనే ఉన్నాయి.

నిధులు వస్తాయి..

నగరానికి పట్టణ ప్రగతి నిధులు తప్పకుండా నిధులు వస్తాయి. గత 9 నెలలుగా రూ. 11కోట్ల 25లక్షలు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ఆలస్యంగానైనా నిధులు వస్తాయి. ఇట్టి నిధుల ద్వారా నగరంలో అభివృద్ధి పనులు చేపడతాం.

– మకరందు, మున్సిపల్ కమిషనర్, నిజామాబాద్

నేటి చిత్రం..



బస్సుల కోసం ఎండలో నిల్చున్న ప్రయాణికులు

బస్ షెల్టర్‌ను ఏర్పాటు చేయండి

నగరంలోని రైల్వేస్టేషన్ వద్ద బస్‌షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు ఎండలో నిలబడి, బస్సుల కోసం ఎదురుచూస్తున్నారు. ఎండలో నిలబడలేక వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి బస్‌షెల్టర్‌ను ఏర్పాటు చేస్తే బాగుంటుందని కోరుతున్నారు. – సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

సమాచారం..

నేడు నగరంలో కరెంట్ కోత

నిజామాబాద్‌నాగారం: నగరంలోని సుభాష్‌నగర్ 11 కేవీ ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ టౌన్ 2 తోటరాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. సుభాష్ నగర్ బాయ్స్ కాన్వెంట్, అయ్యప్ప టెంపుల్ ఏరియాలో ఉదయం 10గంటల నుంచి 11.30గంటలకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.

ప్రత్యేక పూజలు.. అన్నదానాలు..





నగరంలోని శంభునిగుడిలో భక్తులకు అన్నదానం చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు.. బర్ధిపూర్‌లోని హరిహర క్షేత్రంలో.. పదకల్ సిద్దుల గుట్టలో..

- భక్తులతో కిటకిటలాడిన శైవక్షేత్రాలు
- ఉపవాస దీక్షల విరమణ

సాక్షి నెట్‌వర్క్, నిజామాబాద్: మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా శనివారం శైవక్షేత్రాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. శుక్రవారం శివరాత్రి ఉపవాస దీక్షలు చేపట్టి జాగరణ చేసిన భక్తులు శనివారం ఉదయం ఉపవాస దీక్షలు విరమించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లోని శివాలయాల వద్ద భక్తులకు ఆలయాల కమిటీల ఆధ్వర్యంలో అన్నదానాలు ఏర్పాటు చేశారు. నగరంలోని శివాలయాలతో పాటు గ్రామాల్లోని శివాలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. డిచ్‌పల్లి, ధర్పల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో జాతర వేడుకలను, స్వామివార్లకు రథోత్సవం, కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ రూరల్ మండలంలోని మల్లారం గ్రామ శివారులోగల లింగేశ్వర గుట్టపై జాతర వైభవంగా కొనసాగింది. భక్తులు శివలింగ దర్శనానికి భక్తులు పోటేత్తారు. లింగేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు పిట్ల కృష్ణ మహరాజ్ భక్తులకు విభూతి తిలాకాన్ని దిద్దారు. సిరికొండలోని లొంక జాతరకు భక్తులు పోటెత్తారు. ఆలయ పుష్కరిణిలో స్నానాలు ఆచరించి ఇసుక లింగంను దర్శించుకొని పూజలు చేశారు.

అలరించిన కుస్తీపోటీలు..

మోపాల్ మండలంలోని బాడ్సి గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు నిర్వహించారు. పోటీలకు చుట్టుపక్కల గ్రామాలు, మండలాల నుంచే కాకుండా మహారాష్ట నుంచి మల్లయోధులు తరలివచ్చారు. పోటాపోటీగా మల్లయోధులు తలపడ్డారు. నాందేడ్‌కు చెందిన మల్లయోధుడికి వీడీసీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, గ్రామపెద్దలు బాలరాజు, శ్రీనివాస్‌యాదవ్, మోహన్‌రెడ్డి ఐదు తులాల వెండి కడియంను అందజేశారు.



నగరంలోని తిరుమల టాకీస్ చౌరస్తాలో..



చల్లగరిగేలో రథోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

శివాలయంలో ఎంపీ అర్వింద్..



నిజామాబాద్ రూరల్ మండలంలోని ముబారక్‌నగర్ శివాలయంలో ఎంపీ ధర్మపురి అరివ్వింద్ ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పదకల్ శివాలయంలో రూరల్ ఎమ్మెల్యే..



జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ శ్రీరామాలయం, శివాలయాల్లో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడిన 90 రోజుల్లోనే నాలుగు గ్యారంటీలను అమలు చేశామన్నారు. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధితో ముందుకు వెళుతున్నామన్నారు. ఈ నెల 11న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అర్వింద్‌ను ఎంపీగా గెలిపిస్తే జిల్లాకు చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. సాయరెడ్డి, శేఖర్‌గౌడ్, ముప్ప గంగారెడ్డి, చిన్నారెడ్డి, విఠల్, అరుణ్, అంకం రాజేందర్, జితేష్ పాల్గొన్నారు.




లొంక పుష్కరిణిలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్న భక్తులు.. ఆలయం వద్ద భక్తుల సందడి



జాతరలో వెలసిన దుకాణాలు





బాడ్సిలో కుస్తీ పడుతున్న మల్లయోధులు.. విజేతకు వెండి కడియం అందజేస్తున్న వీడీసీ ప్రతినిధులు.. లింగేశ్వరగుట్టలో భక్తులకు విభూతి పెడుతున్న స్వామీజీ

సుభాష్‌నగర్‌లో బయటపడ్డ శివలింగం



శివలింగం వద్ద పూజలు చేస్తున్న భక్తులు

నిజామాబాద్ సిటీ: మహా శివరాత్రి పర్వదినాన జిల్లా కేంద్రంలో శివలింగం, నంది విగ్రహాలు బయటపడ్డాయి. దీంతో స్థానికులు భక్తిశ్రద్ధలతో విగ్రహాలకు పంచామృతాలతో అభిషేకాలు, పూజలు నిర్వహించారు. నగరంలోని సుభాష్‌నగర్ ఎస్ఎఫ్ఎస్ పాఠశాల ప్రహరీ పక్కన పొదల్లో ఓ రెండు పెద్ద నాగుపాములు సంచరించటం స్థానికుల కంటపడ్డాయి. శివరాత్రి రోజు నాగుపాములు కంట పడటంతో కొంతమంది స్థానికులు పాములను దగ్గరగా చూసేందుకు పొదల వరకు వెళ్లారు. అక్కడ పొదల్లో ఉన్న నంది, శివలింగాల విగ్రహాలను చూసి ఆశ్చర్యపోయారు. శివరాత్రి పర్వదినాన విగ్రహాలు బయటపడటంతో శివుని మహిమగా కొలుస్తూ స్థానికులు పూజలు నిర్వహించారు. సర్పాల వల్లే విగ్రహాలు బయట పడటం అంత ఆ శివుడు చూపిన ఆజ్ఞగా స్థానికులు భావించారు.

బీసీ ఉద్యోగుల సంఘం సభ్యత్వ నమోదు



నూతన సభ్యులను సన్మానిస్తున్న నాయకులు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన జిల్లా బీసీ ఉద్యోగుల సంఘం కార్యవర్గ సమావేశంలో సంఘ సభ్యత్వ నమోదును జిల్లా అధ్యక్షులు కరిపే రవీందర్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ మంత్రి హరీష్ రావు ఉద్యోగులను కించపరుస్తూ మాట్లాడడం సరికాదని, ఆయన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. అనంతరం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పెద్దోల నాగరాజు, సంయుక్త కార్యదర్శిగా రవిచందర్ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా అతిక్ హైమత్, ఆర్టీసీ శ్రీనివాస్, యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీగా బసవరాజు నియమితులైన సందర్భంగా వారికి నియామకపత్రాలు అందజేశారు. జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరాల సుధాకర్, రాష్ట్ర కార్యదర్శి ఆకుల ప్రసాద్, మంత చంద్రమోహన్, కోశాధికారి ప్రభాకర్, దర్శనం దేవేందర్, కోయ్యాడ శంకర్, విజయ్, మాడవీటి వినోద్ కుమార్, పద్మలత, సాయిలు శ్రీనివాస్, మహమ్మద్ గౌస్, మొయినొద్దిన్, అఖిల్, అహ్మద్ పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	65,800	వెండి (కిలో)	76,200
22 క్యారెట్స్	60,680	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సింగ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	08	16	గాజరుగడ్డ	45	60
బెండకాయ	50	70	పచ్చిమిర్చి	40	70
బీరకాయ	40	60	దోసకాయ	25	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	30	60	గోబిగడ్డ	30	50
కాకరకాయ	50	70	గోబిపువ్వు	50	70
వంకాయ	40	60	బీట్‌రూట్	20	40
పాలకూర	20	40	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	50	70
పుదీనా	35	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)	
స్క్రీన్-1	భీమా (తెలుగు) - 10.50, 1.40, 4.30, 7.30, 10.30
స్క్రీన్-2	ప్రేమలు (తెలుగు) - 1.30, 7.30 రికార్డ్‌బ్రేక్ (తెలుగు) - 4.30 ఆపరేషన్ వాలెంటైన్(తెలుగు)-10.30
స్క్రీన్-3	గామి (తెలుగు) - 10.30, 1.30, 4.30, 7.30, 10.30
పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)	
స్క్రీన్-1	శైతాన్ (తెలుగు) - 10.20, 1.20, 4.20, 7.20, 10.20
స్క్రీన్-2	గామి (ఇంగ్లీష్) - 10.00, 1.10, 7.35, 10.45 ప్రేమలు (తెలుగు) - 4.20
స్క్రీన్-3	భీమా (తెలుగు) - 12.20, 6.55 డ్యూన్-2 (ఇంగ్లీష్) - 3.25 ఆపరేషన్ వాలెంటైన్(తెలుగు) - 10.00
స్క్రీన్-4	బాబు (తెలుగు) - 1.30 రికార్డ్ బ్రేక్ (తెలుగు) - 4.15 ప్రేమలు (తెలుగు) - 10.15
దేవి	ప్రేమలు (తెలుగు)
నటరాజ్	శైతాన్ (హిందీ)
లలితామహల్	భీమా (తెలుగు)
విజయ్	గామి (తెలుగు)

సంక్షిప్తం

రోడ్డు పనులు ప్రారంభం



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని కంజర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులకు శనివారం భూమిపూజ చేసి, ప్రారంభించారు. నాయకులు రామర్తి గంగారెడ్డి, గుడి సుధాకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రమేష్ యాదవ్, సరికెల శ్రావణ్, రమేష్, చిన్నయ్య, అమన్, తదితరులు పాల్గొన్నారు.

ఇందల్వాయి మండలంలో..

ఇందల్వాయి: మండలంలోని జీకే తండాలో సీసీ రోడ్డు పనులను శనివారం ప్రారంభించారు. మంజూరు చేసిన ఎమ్మెల్యే భూపతి రెడ్డికి తండావాసులు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు మహిపాల్ నాయక్, పరుశురామ్, వీడీసీ చైర్మన్ పూల్‌సింగ్, గంగారాం, దరిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

రాయల సుభాష్ చంద్రబోస్‌కు నివాళి



ఖలీల్‌వాడి: భారత విప్లవ పోరాట యోధుడు రాయల సుభాష్ చంద్రబోస్‌కు సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నిజామాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. శనివారం రాయల వర్ధంతి సందర్భంగా నగరంలోని కోటగల్లీ ఎన్ఆర్ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. ఆయన పోరాటాలను కొనియాడారు.

సిరికొండ: మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సీపీఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న) 8వ వర్ధంతి సభ నిర్వహించారు. రవన్న చిత్ర పటానికి పార్టీ నాయ కులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు రామకృష్ణ, రమేష్, అనీస్, దామోదర్, లింబాద్రి, రాములు, సాయారెడ్డి, నరేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



ఇందల్వాయి: ఇందల్వాయి సొసైటీ వైస్ చైర్మన్ పాల్త్య మారుతి శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు నవీన్‌గౌడ్, సుధాకర్, రాజు, సుదర్శన్ ఉన్నారు.

అడెల్లి పోచమ్మకు మేయర్ పూజలు



నిర్మల్: నిర్మల్ జిల్లా సారంగపూర్ మండలంలో ప్రసిద్ధిగాంచిన అడెల్లి పోచమ్మను శనివారం నిజామాబాద్ మేయర్ నీతూకిరణ్ దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆమెకు ఆలయ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారి తీర్థప్రసాదాలు, అమ్మవారి చిత్రపటం అందజేశారు.